ప్రజాశక్తి

శనివారం 29 ఏప్రిల్ 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా



ఎన్‌టిఆర్ ప్రసంగాలపై ప్రచురించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రజనీకాంత్

యుగ పురుషుడు ఎన్‌టిఆర్


శత జయంతి ఉత్సవాల్లో రజనీకాంత్



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్‌టిఆర్ యుగ పురుషుడని సినీ నటుడు రజనీకాంత్ అన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో శుక్రవారం సాయంత్రం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రజనీకాంత్ మాట్లాడుతూ లవకుశ సినిమా విజయోత్సవ వేడుకకు ఎన్‌టిఆర్ చెన్నయ్‌కు వచ్చారని అప్పుడు ఆయనను చూశానని, తనకు అప్పట్లో 13 సంవత్సరాలని గుర్తుచేసుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తనకు మంచి మిత్రుడని అన్నారు. ఆయనతో తనకు 30 ఏళ్ల పరిచయం ఉందని, తన మిత్రుడు మోహన్‌బాబు చంద్రబాబునాయుడుని పరిచయం చేశారని తెలిపారు. మంచి పనిచేసే నాయకుడు అని, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చారన్నారు. లక్షలాది మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారంటే దానికి కారణం చంద్రబాబు నాయుడేనని అన్నారు. ఎన్టీఆర్ ప్రభావం తనపై ఎంతో ఉందని చెప్పారు. తాను ఆరేడేళ్ల వయసులో చూసిన తొలి సినిమా పాతాళభైరవి అని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత 'లవకుశ' సినిమా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎన్టీఆర్‌ను చూశానని, శ్రీకష్ణ పాండవీయంలో ఎన్టీఆర్‌ను చూసి మైమరిచిపోయానని తెలిపారు. కండక్టర్ అయ్యాక ఎన్టీఆర్‌ను అనుకరిస్తుంటే.. సన్నిహితులు సినీరంగంలోకి రావాలని ప్రోత్సహించారని వెల్లడించారు. 1977లో టైగర్ చిత్రంలో ఎన్టీఆర్‌తో కలిసి నటించానని చెప్పారు. చంద్రబాబు విజన్ ఆంధ్రప్రదేశ్‌కు వెలుగు రేఖ అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉనా చంద్రబాబు విజన్ గురించే ఆలోచిస్తారన్నారు. సభను చూస్తే రాజకీయాలు మాట్లాడాలనిపిస్తోందని, కానీ అనుభవం రాజకీయాలు మాట్లాడవద్దని హెచ్చరిస్తోందని చెప్పారు. నాలుగు నెలల క్రితం చంద్రబాబుని కలిస్తే విజన్ 2047 గురించి చెప్పారని... అది సాకారమైతే ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఎక్కడికో వెళ్లిపోతుందని అన్నారు. చంద్రబాబు విజన్ 2047 నెరవేరాలని, ఆ శక్తి భగవంతుడు ఆయనకు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ రాజకీయాలు తెలిసిన నేత చంద్రబాబు అని కొనియాడారు. హైదరాబాదులో సైబరాబాద్ వైపు ఓసారి వెళ్తే ఇండియాలో ఉన్నానా..? న్యూయార్క్ లో ఉన్నానా అని అనిపించిందన్నారు. హైదారాబాద్ అభివద్ధిలో చంద్రబాబు పాత్ర ఎంతో ఉందని చెప్పారు. బాలయ్యను తన తమ్ముడి లాంటివాడని, అతనిలో (మిగతా 6లో)

త్వరలోనే టిడ్కో గృహాల పంపిణీ

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆర్.కె.రోజా



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి రోజా

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జిల్లాలో నిర్మాణం పూర్తయిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు త్వరలోనే పంపిణీ చేస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆర్.కె.రోజా వెల్లడించారు. మచిలీపట్నంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అభివృద్ధి పనుల కో ఆర్డినేషన్ మీటింగ్‌లో శు క్రవారం ఆమె పాల్గొని మాట్లాడారు. గతంలో బందరు పోర్టుకు చంద్రబాబునాయుడు తూతూ మంత్రంగా శిలాఫలకం వేశారేగాని, దానికి సంబంధించిన ఏ పనులు చేపట్టలేదని ఆరోపించారు. గతంలో చంద్రబాబు నాయుడు తాను చక్రం తిప్పానని చెప్పుకోవడమే తప్ప మంచి హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. అలాంటి సమయంలోనూ ప్రతి పేదవాని కష్టాన్ని తన కష్టంగా ముఖ్యమంత్రి జగన్ భావించారన్నారు కరోనా పరీక్షలు చేయించడంతోపాటు క్వారంటెయిన్ సెంటర్లు ఏర్పాటు చేశారని, అత్యధికంగా వ్యాక్సిన్‌లు వేయించారన్నారు. కోవిడ్ చికిత్సతో పేదలు అప్పులు పాలుకాకుండా కోవిడ్ చికిత్సను ఆరోగ్య శ్రీ కిందకు తీసుకు వచ్చారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే చిత్తశుద్ధితో జగన్ ముందుకెళుతున్నారని, దీనిలో భాగంగానే ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల నిర్మాణాన్ని చేపట్టారన్నారు. 100 బెడ్‌ల ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించడంతో పాటు, వాటిల్లో అవసరమైన పూర్తి స్థాయి పరికరాల ఏర్పాటు చేశారన్నారు. వైద్యులను సిబ్బంది ఖాళీలన్నీటిని భర్తీ చేశారన్నారు. వైద్య సేవలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. ఈ అంశాలతోపాటుగా జిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించిన విషయాలపైన చర్చించినట్లు చెప్పారు. అనంతరం మచిలీపట్నం వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), (మిగతా 6లో)



మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు

రైతులకు అందుబాటులో ఉండాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రైతులకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జెన్ను రాఘవరావు, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్ తో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ వ్యవసాయ సలహా మండలి సభ్యులు క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను తెలుసుకొని సమావేశంలో ప్రస్తావించినప్పుడు వాటిని తప్పనిసరిగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అందులో స్వల్ప కాలికమైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో రైతులను తప్పనిసరిగా భాగస్వాములు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రంలో ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో మట్టి నమూనాలు నూటికి నూరు శాతం పరీక్షించాలన్నారు. ఎరువులు, విత్తనాలు ఆర్బికేలలో అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో ఈ-పంట ఆన్లైన్ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. గతంలో రైతులు మిల్లర్లు, మధ్య (మిగతా 6లో)

మోడీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్

కేంద్రంలోని బిజెపి పాలకులు అవలంభిస్తోన్న విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని వామపక్ష నాయకులు అన్నారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి ముగింపు సందర్భంగా శుక్రవారం కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ మోడీ అమలు చేస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఒకే దేశం, ఒకే పన్ను విధానమని చెప్పి జిఎస్‌టి రూపంలో పేదలపై భారం మోపారని మండిపడ్డారు. మతాలు, కులాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. మత సామరస్యాన్ని నిలబెట్టడం కోసం కమ్యూనిస్టులు ప్రాణాలైనా అర్పిస్తామని తెలిపారు. బిసి, ఎస్‌సి, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతోందన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే మోడీని గద్దె దింపాలని, దానికి కలిసొచ్చే పార్టీలను కలుపుకుని పోరాడతామని చెప్పారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా వదిలేశారని తెలిపారు. విజయవాడలో విజయ డైరీ పాలు లేకుండా గుజరాత్‌లోని అమూల్ పాలను జగన్ ప్రోత్సహిస్తున్నారని, ఇది సరికాదన్నారు. సిపిఐ రాష్ట కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో లౌకికవాదానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశం జరిగితే అధికార పార్టీనే గొడవకు దిగిందన్నారు. దేశం బాగుండాలంటే మోడీని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ గద్దె నెక్కిననాడు గ్యాస్ రూ.420 ఉండేదని, నేడు రూ.1200కు చేరిందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటాయన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబీకుతున్నారని విమర్శించారు. మోడీ పాలనలో బాగు పడింది కార్పొరేట్లు మాత్రమేనన్నారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి శంకర్, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి రమణరావు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, కె.సూరిబాబు, సిపిఐ నాయకులు పంచదార్ల దుర్గాంబ, పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచారభేరి బహిరంగ సభలో వామపక్ష నాయకులు



సభలో ఐక్యత చాటుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

మేడేను జయప్రదం చేయండి :సిఐటియు


కంచికచర్లలో...


విజయవాడలో...

ప్రజాశక్తి-కంచికచర్ల : మే 1 వ తేదీన కార్మిక దినోత్సవం మేడే వేడుకలను కార్మికుల పని ప్రదేశాల్లో జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మేడే వేడుకలు జయప్రదం కోరుతూ శుక్రవారం స్థానిక జుజ్జూరు రోడ్డులో గల పలు ఆటో స్టాండ్ కార్మికులు, చెవిటికల్లు రోడ్డు సెంటర్ లో గల ఫ్లాట్ రిక్షా కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే రోజున కార్మికుల పని ప్రదేశాల్లో జెండా ఎగురవేయడంతో పాటు మజ్జిగ, మంచినీళ్ళు పంపిణీ చేయటం, చలివేంద్రాలు ఏర్పాటు చేయటం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ, కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు, కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మిక పోరాటాలు ఉధతం చేసి పోరాటాల ద్వారా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జార్జి, ప్రసాద్, స్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ మండలంలో మేడే కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ మండలం సిఐటియు మండల కమిటీ సమావేశం ఏ సుశీల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల దీక్ష దినం మేడేని జయప్రదం చేయాలని కోరారు. అన్ని ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో జరిగే పతాకావిష్కరణలో కార్మిక ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఐ టి యు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, కమిటీ సభ్యులు కర్రీ వెంకటేశ్వరరావు ,నల్లని నాగమణి, టీ తిరుమల దేవి ,మాణిక్యం, సైదా, హస్సన్,. వి.ఏసోబు. తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** మేడే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు తూర్పు సిటీ ఆధ్వర్యంలో పటమటలోని పలు ప్రాంతాలలో శుక్రవారం కరపత్రాలను పంపిణీ చేసినట్లు సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు పటమట మీసేవ కేంద్రం వద్ద బహిరంగ సభ జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పి.అప్పలస్వామి, సీతమ్మ నాయుడు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫెయిల్ అవ్వడంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని షేక్ జాన్ సైదా(17) అనే విద్యార్థి గురువారం రాత్రి మతి చెందారు. నందిగామ దీక్ష కాలేజీలో ఇంటర్ చదువుతున్న జాన్ సైదా అన్ని పరీక్షలలో మార్కులు బాగా వచ్చాయి. ఇంటర్ బోర్డు తప్పిదం వల్లే తమ కుమారుడు మతి చెందాడని తల్లిదండ్రులు ఆరోపించారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ తప్ప మిగతా సబ్జెక్టులో తక్కువ మార్కులు రావడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. చనిపోయిన జాన్ సేద కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని నందిగామ తాసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. కళాశాల యాజమాన్యం వైఖరిని కూడా విద్యార్థి సంఘం నాయకులు దాదా సైదా వీరయ్య పలువురు విద్యార్థి సంఘాల నాయకులు తప్పు పట్టారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం తప్పిదం వల్లే ఇంటర్ విద్యార్థి మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఓకారు విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళుచుండగా ముందు ఉన్న వాహనానిన తప్పించబోయి నడుకుంటూ వెళుతున్న తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కలపాల రాంబాబు(45)ను వేగంగా గుద్దడంతో తలకు బలంగా దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే ఇబ్రహీంపట్నం సిఐ పి శ్రీను సంఘటన స్థలానికి వెళ్ళి వెంటనే మృతున్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

బంగారు దుకాణంలో చోరీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలోని బంగారు దుకాణంలో జరిగిన చోరీ ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. గురువారం జరిగిన చోరీ సినిఫక్కిలో జరిగింది. సుమారుగా 9 గ్రాముల రెండు చెవిదిద్దుల జతలను వారు చోరీ చేశారు. కొండపల్లిలోని చందన జ్యూయలరీ షాపులో ఇద్దరుమహిళలు బంగారు కొనుగోలు చేయటానికి వచ్చినట్లుగా వచ్చి బంగారు నగలు చూస్తున్నట్లుగానే చూస్తూ షాపు యాజమాని మాయచేసి ఆ స్థానంలో రోల్డ్‌గోల్డ్ నగలు పెట్టి ఉడయించారు. వారు వెళ్ళిన తరువాత వాటిని పరిశీలించగా నకిలీవని తెలడంతో షాపు యాజమాని వెంటనే విషయాన్ని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. సిసి పుటేజ్‌లో రికార్డు అయిన కిలాడీ లేడీల చోరీని సిసి పుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కేసుల సంఖ్య తగ్గించాలి

- పోలీస్టేషన్ల తనిఖీలో రూరల్ డిసిపి అజిత

ప్రజాశక్తి-విజయవాడ : రూరల్ తిరువూరు సబ్ డివిజన్ పరిధిలోని విస్సన్నపేట, తిరువూరు, ఏ.కొండూరు పోలీస్ స్టేషన్లను రూరల్ డి.సి.పి. అజిత వేజెండ్ల ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా డిసిపి అజిత వేజెండ్ల మాట్లాడుతూ స్టేషన్‌ల పరిధిలో పెండింగ్ కేసులను తగ్గించాలన్నారు. బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్ పై ప్రత్యేక దష్టి సారించాలని పేర్కొన్నారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై దష్టి సారించి నిఘా పెంచి, వాటి పూర్తిస్థాయి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరువూరు ఏ.సి.పి. ఎం. రమేష్ , ఇన్స్పెక్టర్ భీమరాజు, ఎస్ఐ.లు , సిబ్బంది పాల్గొన్నారు.

చందాపురం రెవెన్యూ అధికారిపై డిజిటల్ అసిస్టెంట్ దాడి

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం చందాపురం గ్రామ రెవెన్యూ అధికారి పెనుమూరు బాబురావు పై శుక్రవారం దాడి జరిగింది. చందాపురం గ్రామ సచివాలయం నందు మధ్యాహ్నం 12 గంటల సమయంలో చందాపురం గ్రామ డిజిటల్ అసిస్టెంట్ వెంకటరాజు దాడి చేసి గాయపగాయపర్చడంతో నందిగామ పోలీస్ స్టేషన్ , నందిగామ తాసిల్దార్ కు గ్రామ రెవెన్యూ అధికారి ఫిర్యాదు చేశారు. చందాపురం గ్రామ రైతు వెంకట్ రావు కు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం దరఖాస్తును విఆర్ఓ పరిశీలిస్తుండగా, తన టేబుల్ పై ఉన్న దరఖాస్తు చూడటానికి నువ్వు ఎవరు అంటూ డిజిటల్ అసిస్టెంట్ వెంకట్ రాజు విఆర్ఓ మీదకు వచ్చి పిడిగుద్దులు గుద్ది తీవ్రంగా గాయపరిచాడు. దీంతో విఆర్ఓ నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించుకొని నందిగామ పోలీస్ స్టేషన్లో , నందిగామ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా డిజిటల్ అసిస్టెంట్ చాలా విచిత్రంగా ప్రవర్తించేవాడని సచివాలయం సిబ్బంది కూడా పేర్కొంటున్నారు. కాగా వీఆర్ఓపై జరిగిన దాడిని నందిగామ వీఆర్వోల సంఘం అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. విఆర్ఓల సంగం అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు లీలా ప్రసాదు, జిల్లా అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. విఆర్వో బాబురావు పై దాడి చేసిన డిజిటల్ అసిస్టెంట్ వెంకటరాజును విధుల నుండి తొలగించాలని, అతనిపై క్రిమినల్ చర్యలు చేసుకోవాలని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వారు డిమాండ్ చేశారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో అంగన్ వాడి ప్రీ ప్రైమరీ స్కూలును నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు .ముందుగా అంగన్వాడి కేంద్రంలోని వంటశాలను పరిశీలించి, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా అనే విషయాలను సిబ్బందిని ఆరా తీశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చి, బాల్య దశ నుంచి విద్యార్థులకు పౌష్టికాహారం, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్స్ లోని పిల్లలకు విద్యపై ఆసక్తి పెరిగేలా ప్రత్యేక కిట్లను అందజేస్తూ.. ఆట పాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు అద్దె గదుల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తూ కొత్త రూపు తీసుకువచ్చారని చెప్పారు . కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, కరీముల్లా, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు ..



విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఇంటర్నేషనల్ టాలెంట్ ఒలంపియాడ్‌లో గెలుపొందిన 39 మంది విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య ప్రదానం చేశారు ఇంతమంది విద్యార్థులు బహుమతులు సాధించడం అభినందనమని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో సిజిఎం మురళీకష్ణ ఆర్ ఐ టి వినోద్ వి కష్ణ ప్రైమరీ ఇన్చార్జి కే లక్ష్మి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి లిల్లీ రెడ్డి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ వ్యతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణం లోని ఉదయభాను స్వగహంలో శుక్రవారం మంగోల్లు గ్రామానికి చెందిన నంబూరి చంద్రశేఖర్, వాణిల కుమార్తెకు అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం ముందస్తు ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ఓసి పత్రం) ద్వారా మంజూరైన 5 లక్షల 50 వేల రూపాయలు లబ్ధిదారునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు.

నందిగామ డిఎస్‌పికి సన్మానం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ సబ్ డివిజన్ ఎసిపి జి. నాగేశ్వర్‌రెడ్డి నందిగామ ఏసీపీగా రెండున్నర సంవత్సరాలు అందరితో మమేకం అయి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. పదవి బాధ్యతలు చక్కగా నిర్వహించి ఎన్నో కేసులలో పురోగతి సాధించి ఉశీకాకుళం జిల్లా కాశీబుగ్గ బదిలీపై వెళ్తున్న సందర్భంగా సీమాంధ్ర కెరటం ఎడిటర్ వి. రవి శేఖర్, నందిగామ నియోజకవర్గం 99టివి రిపోర్టర్ సింగంశెట్టి సత్యనారాయణ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

తిరువూరు కౌన్సిల్ సమావేశంలో వైసిపి, టిడిపి సభ్యుల వాగ్వాదం


వాగ్వాదపడుతున్న అధికార, ప్రతిపక్ష సభ్యులు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని సెంటర్ డివై డర్ కు వేయించిన రంగుల వ్యహారంపై ప్రతిపక్ష టిడిపి, అధికార సభ్యుల మ ధ్య శుక్రవారం జరిగిన తిరువూరు నగ ర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో వాగ్వివాదం చోటుచేసు కుంది. చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి అధ్యక్షత న ప్రారంభమైన సమావేశం లో అజెండాలోని మొదటి అంశంలో గత నెల 19న ముఖ్యమంత్రి జగన్ వచ్చిన సందర్భంగా బోసుబొమ్మ సెం టర్ నుండి బైపాస్ రోడ్డు వరకు ఉన్న డివైడర్ కు వేయించిన రంగుల ఖర్చు రూ.నాలుగు లక్షలు అయిందని, వీటిని సాధారణ నిధుల నుండి ఖర్చు చేసేం దుకు కౌన్సిల్ ఆమోదానికి తీసు కొచ్చా రు. దీనిపై టిడిపి కౌన్సిలర్లు నాల్లా సురేంద్ర, షేక్ హుస్సేన్ లు అభ్యతరం వ్యక్తం చేశారు. పని పూర్తయి తరువా త ఆమోదంకోసం ఇప్పుడు తీసుకు రావటం ఏమిటని, రంగు కూడా వెలసి పోయిందని, దానికి రూ.నాలుగు లక్ష లు ఎలా అవుతుందని సంబందిత ఏఈని ప్రశ్నించారు. దీనిపై అధికార సభ్యులు పరసా శ్రీనివాసరావు, పసుపులేటి శేఖర్ బాబు స్పందిస్తూ ముఖ్య మంత్రి కార్యక్రమం కాబట్టి కలెక్టర్, ఆర్డీవో ఆదేశాలు మేరకు అత్యవస రంగా పనులు చేయాల్సి వచ్చిందని తెలిపారు. దీనిపై ఇరువర్గాలు వాదో పవాదన చేసుకున్నారు. రంగు వేయించింది సింగిల్ కోటింగ్ మాత్రమేనని, రెండో కోటింగ్ ఉందని ఎఈ వివరణ ఇచ్చారు. తిరువూరు పట్టణంలో మెయిన్ రోడ్డు 40 అడుగుల నుండి 100 అడుగులు చేయాలని ఉన్న మాస్టర్ ప్లాన్ వల్ల ప్రజల నుండి అభ్యతరాలు వ్యక్తం అవటంతో ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు 60 అడుగులు మార్పు చేస్తూ కౌన్సిల్ ఆమోదంకోసం వచ్చిన అంశంపై కూడా ఇరువర్గాల మధ్య వాదనలు జరిగాయి. 100 అడుగుల మాస్టర్ ప్లాన్ సెప్టెంబర్ లోనే ప్రభుత్వం నుండి వచ్చిందని, దీనివల్ల ఇబ్బందులు వస్తాయని నేను చెప్పినా మీరు అటువంటి ఏమీ ఉండదని చెప్పారని హుస్సేన్ అన్నారు. దీనిని ఇంత ఆలస్యంగా ఎందుకు తీసుకొ చ్చారని ఆయన ప్రశ్నించారు. ముందుగా ఇటీవల మతి చెందిన మాజీ సర్పంచ్ కంచి రామారావు కు కౌన్సిల సమావేశంలో అభ్యులు సంతాపం తెలిపారు.

9న 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం : కలెక్టర్



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి, ఇతర అధికారులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్పందన కంటే మెరుగైన విధంగా అర్జీదారులకు సంతప్తికరంగా నాణ్యమైన పరిష్కారం చూపుటకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నదని, ఈ కార్యక్రమాన్ని మే 19న ముఖ్యమంత్రి ప్రారంభించ నున్నారని కలెక్టర్ పి. రాజాబాబు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శు క్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, నాడు-నేడు, రీసర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పి. జాషువా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ జిల్లా అధికారులతో కలసి ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కష్ణాజిల్లాకు సంబంధించి రెవెన్యూ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివద్ధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, పోలీస్, హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ వంటి ముఖ్యమైన శాఖలకు సంబంధించి గత డిసెంబర్ 15 నుండి ఈనెల 26 వరకు మొత్తం గ్రీవెన్స్ 4,265 వచ్చాయని, వీటిల్లో 3,855 గ్రీవెన్స్ పరిష్కరించినట్లు, మిగతా గ్రీవెన్స్ గడువులోగా పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నాడు - నేడు రెండవ విడత 488 పాఠశాలల్లో చేపట్టిన అభివద్ధి పనులకు సంబంధించిన రూ.179.81 కోట్ల వ్యయంతో 166 పాఠశాలల్లో 607 అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివద్ధి పనులకు సంబంధించి కొత్త టాయిలెట్స్ నిర్మాణం, టాయిలెట్స్ మరమ్మతులు, కిచెన్ షెడ్స్ నిర్మాణం, విద్యుదీకరణ పనులు, మేజర్, మైనర్ మరమ్మతు పనులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా జూన్ నెలలో పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు సంబంధించి జిల్లాకు 25 వేల రాళ్ల వచ్చాయని, 50 శాతంకు పైగా రాళ్ల పాతే కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వీసీలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ మరియు హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్యనారాయణ, ఏడీ సర్వే గోపాల్రాజ్, డిఈఓ తాహెరా సుల్తానా, సమగ్రశిక్షా ఏపీసీ ఏ. శేఖర్ జడ్పీ జ్యోతి ఆర్సి డిప్యూటీ కలెక్టర్ బి. శివనారాయణరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆఫ్లైన్లో మిల్లులకు తోలిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర రైతులకు చెల్లించాలని ఉయ్యూరు ఆర్డీవో ఎన్. విజయ కుమార్ సూచించారు. రెవిన్యూ డివిజన్ ప రిధి తహసీల్దార్లు, రైస్ మిల్లర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ పరిధిలో మిల్లులకు రైతులు ఆర్బీకేల ద్వారా ధాన్యం తోలారా అని ఆరాతీశారు . ఏఆర్బీకే నుంచి తమకు ఆఫ్లైన్లో ధాన్యం రాలేదని మిల్లర్లు తెలియజేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రబీ సీజన్కు సంబంధించి ధాన్యం సేకరణ, ఇప్పటికే ఆఫ్లైన్లో తోలిన ధాన్యంకు సంబంధించి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని, రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

బ్రిటానియా మేరి గోల్డ్ స్టార్టప్ విజేతలు ప్రకటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ 4వ సీజన్ విజేతలను ప్రకటించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎస్.రామదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పది మంది విజేతలకు ఒకొక్కరికి రు. 10 లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు సొంతంగా వ్యాపారాన్ని ప్రారం భించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు స్టార్టప్ ప్యాకేజ్‌లను అందిస్తున్నామని తెలిపారు. బ్రిటానియా సంస్థ మహిళలకు వ్యాపారాలపై శిక్షణ అందించి వ్యాపారవేత్తలుగా తయారు చేస్తున్నామన్నారు.

గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం



ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమనీ, ఆ దిశగానే ఫ్యామిలీ ఫిజీషియన్‌ను ప్రవేశపెట్టిందని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మజ, ఎంఎల్‌హెచ్‌వి ప్రియాంక అన్నారు. పమిడిముక్కల మండలంలోని పైడికొండలపాలెంలో ఫ్యామిలీ ఫిజీషి యన్‌లో భాగంగా శుక్రవారం జరిగిన వైద్యశిబిరంలో డాక్టర్ పద్మజ, ఎంఎల్‌హెచ్‌వి ప్రియాంక 14 రకాల వైద్య సేవలను అందజేశారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైద్య సేవలు అందించారు. 105 రకాల మందులను అవసరమైన వారికి పంపిణీచేశారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.గీతాభాయి ఆదేశాల మేరకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ దేవకమలం, స్థానిక ఏఎన్ఎం లక్ష్మి, బుజ్జిబాబు, అంగన్వాడీ కార్యకర్తలు విజయ కుమారి, ఆశా కార్యకర్తలు వెంకటేశ్వరమ్మ, రవణ, సుజాత, బూదిమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఎంఇఒకు మాతృవియోగం

ప్రజాశక్తి-ఘంటసాల : విశ్రాంత ఎంఇఒ పోతన వెంకటేశ్వరరావు తల్లి పోతన సీతామహాలక్ష్మి(85) గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో రేపల్లెలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాసవిడిచారు. ఆమె పార్థివ దేహానికి ఘంటసాలలో స్వగృహం వద్ద పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సందర్శించి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీతామహాలక్ష్మికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కోడలు అనురాధ మల్లాయి చిట్టూరులోని జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఆమె రెండో కుమారుడు పోతన లక్ష్మేశ్వరరావు మల్లంపల్లి జడ్పీ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. మూడో కుమారుడు పోతన శ్రీనివాసరావు శ్రీకాకుళం పీహెచ్ సీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. సీతామహాలక్ష్మి పార్థివ దేహానికి శనివారం ఉదయం 8 గంటలకు ఘంటసాలలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలోని కను మూరి వారి బజారులో రహదారి నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయా సచివా లయాలకు ప్రభుత్వం నిధులను కేటాయిం చింది. లంకపల్లి సచివాలయానికి కేటా యించిన నిధులతో సీసీ రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ డి.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలీ ప్రారం భించారు. పంచాయతీ కార్యదర్శి బి.అర్జునరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే వేడుకలు



ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో నూతనంగా ప్రవేశాలు పొంది మొదటి సంవత్సరం చదువుతున్న ఎమ్ఎస్సీ విద్యార్థులకు రెండవ సంవత్సరం ఎమ్ఎస్సీ చదువు తున్న విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామ శేఖర్ రెడ్డి ఇతర అధ్యాపకులు కే. సీతాలు, జి. రవి, వెంకట్రావు, అనిల్ కుమార్, పుష్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామశేఖర రెడ్డి మాట్లా డుతూ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందినందుకు నూతన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రసాయన శాస్త్ర విద్యార్థులకు విస్తత అవకాశలున్నాయని యూనివర్సిటీ కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని నిబద్దతో చదివి విద్యార్థులు ఉన్నత స్థితి చేరాలని రామశేఖరరెడ్డి ఆకాంక్షించారు. విషయ పరిజ్ఞానంను పెంపోందిం చుకొనుట వలన ఉద్యోగాలు పొందు అవకాశాలు మెరుగవుతాయన్నారు. సీఎస్ఐఆర్ నెట్ వంటి పరీక్షలు యందు ఉత్తీర్ణతను సాధించుటకి కషి చేస్తే మేటి విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలలో పరిశోధన కొనసాగించ వచ్చన్నారు. మరొక అధ్యాపకుడు కే. సీతాలు మాట్లాడుతూ యూనివర్సిటీ లో రసాయన శాస్త్ర విద్యార్థుల సౌకర్యార్థం ప్రపంచ స్థాయి పరిశోధన శాలలు నిర్మించారని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు పరిశోధన అంశాలపై అవగాహన పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రసాయన శాస్త్ర అధ్యాపకులు బహుమతులు అంద చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రద ర్శించిన నత్యాలు, నాటికలు ఆహుతలను అలరించాయి.

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కోడూరు : జవహర్ నవోదయ విద్యాలయం కు సంబంధించిన ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహించనున్నారు. ఈ పరీక్ష రాసేందుకు కోడూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 45 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. కోడూరు విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నాలుగు నెలల నుంచి ఈ 45 మంది విద్యార్థులకు నవోదయ పరీక్షకు సంబంధించి ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. పరీక్షలో ప్రతిభ నవోదయ సీటును సాధించేందుకు అవసరమైన తర్ఫీదును ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించారు. పరీక్ష రాసేందుకు అవసరమైన మెలుకువలను నేర్పించారు. ఇది ఇలా ఉండగా గత ఏడాది మండలానికి చెందిన ఐదుగురు విద్యార్థులు నవోదయ సీట్లు సాధించారు.

విద్యార్థులు, తల్లిదండ్రులకు సత్కారం



ప్రజాశక్తి-గన్న వరం (జంక్షన్) : బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామంలో జడ్పీ హైస్కూల్ 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో ఇంటర్మీ డియట్ మొదటి, రెండోవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. కోడూరుపాడు వెన్న భవానీ (బేబి) కుమార్తె తేజస్విని 952 మార్కులు , రంగన్నగూడెం పుట్టి కష్ణకుమారి కుమార్తె భవానీ 978 మార్కులు , వీరవల్లీ గ్రామానికి చెందిన మానికల వెంకటేశ్వరరావు కుమారుడు సంతోష్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 460 మార్కులు , షేక్ బాజీ కుమార్తె రిజ్వానా 443 సాధించినందుకు వారి అభినందిస్తూ కేక్ కట్‌చేశారు. అత్యధిక మార్కులు సాధించటానికి కారుకులైన తల్లిదండ్రులు, పిల్లలతో కలిపి 1998-99బ్యాచ్ తరుపున పుష్పగుచ్చాలు అందజేసి శాలువలతో ఘనం సత్కరించారుఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కూరపాటి శ్రీధర్, రాంప్రసాద్ , అంబటి రాజేష్, ఆళ్ల భాను, రెడ్డి నాగేశ్వరరావు , సుధాకర్ , రియాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీతిరుపతమ్మకు అలంకరణ



ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శు క్రవారం అమ్మవారికి ద్రాక్ష గుత్తులతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ నిర్వా హకులు జాస్తి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మహిళలు ఈ అలంకరణ పూర్తి చేశారు. ద్రాక్ష కాయలతో అలంకరణ చేయడంతో అమ్మవారిని చూసేందుకు స్థానికులు వచ్చారు.



చీరలు పంపిణీ చేస్తున్న రావి వెంకటేశ్వరరావు

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శేరిదగ్గుమిల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నేతలు జన్ను శివకుమార్, ఆదిశేషు, భాస్కర్ రావు, రాంబాబు, వెంకటేశ్వరరావు, బొర్రా ప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని గద్దె దించండి..దేశాన్ని కాపాడండి

• సిపిఎం, సిపిఐ ప్రచార భేరీలో నాయకులు

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని గద్దెదించి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ప్రజావ్యతిరేకవిధానాలపై నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పోలంపల్లి గ్రామ సెంటర్నందు బహిరంగసభ నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మండేపూడి చంద్ర శేఖర్అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివికష్ణ మాట్లాడుతూ బిజెపిప్రభుత్వం వచ్చాక ప్రజలపైమోయలేనిభారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న నల్లధనం తీసుకొచ్చి ప్రతి పేదవాడు ఎకౌంటు కిపదిహేను లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాలో వేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదు అన్నారు. ప్రత్యేక హెూదా ఎక్కడ అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కును హరించింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాదా అని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ వచ్చాక 300 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం1200 ఉందని సామాన్యప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. కేంద్రం నుండి మోడీ సర్కార్ను సాగనంపితే సామాన్యుడు ప్రశాంతంగా బతుకుతాడని, ప్రతిఒక్కరూ మోడీ సర్కార్ ను గద్దె దించే వరకు పోరాడాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీసభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, మండల కమిటీ సభ్యులు మండపూడి చంద్రశేఖర్, కంచర్ల కొండయ్య, పెంటి కోటేశ్వరావు బిరాము, కంచర్లనాగరాజు, భూతపల్లిబిక్షం, ఏసుపగు వెంకటరత్నం, రాయలవెంకటి, పెంటివెంకయ్య, మల్లికార్జునరావు, రాయలేసోబు, తదితరులు పాల్గొన్నారు.

జీళ్ళకుంటలో కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఎ.కొండూరు : మండంలోని జీళ్లకుంట, గోపాలపురం గ్రామాల్లో సిపిఎం సిపిఐ లకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు వీధి వీధికి తిరిగి కరపత్రాలు పంచుతూ మోడీ అవలంబిస్తున్న మతోన్మాద వినాశకర విధానాలను ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి కూలీలతో ఉపాధి హామీ పథకానికి మోడీ చేసిన కుట్రపూరితమైన ద్రోహాన్ని వివరించారు. బడ్జెట్లో ఉపాధి హామీ పనులకు అరకొరక నిధులు కేటాయించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, పి ఆనందరావు, టీ మురళి, షేక్ కరిముల్లా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని చిల్లకల్లు, గౌరవరం, పోచంపల్లి, బండిపాలెం, వేదాద్రి, జయంతిపురం, ధరవరప్పాడు తండా సింగవరం, గ్రామ సెంటర్లోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికులకు, రైతులకు, ముఠా కార్మికులకు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట కష్ణ, ఎలమందరం నాగరాజు పాల్గొన్నారు.


వత్సవాయిలో...


ఎ.కొండూరులో...


జగ్గయ్యపేటలో...



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ప్రజాశక్తి-మైలవరం : మొక్కజొన్నలు,ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన మొక్క జొన్నలను, ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులు వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా 1962 రూపాయలకే కొనుగోలు చేయాలని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. రోజుల తరబడి రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోనే ఉండాల్సిన పరిస్థితి వస్తుందని మరోవైపు అకాల వర్షాలకు రైతులు కలవర పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి మొక్క జొన్నలు, ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి,రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, రైతులు,పాల్గొన్నారు.

'శ్రీనిధి' విద్యార్థుల విజయదుంధుబి



ప్రజాశక్తి -తిరువూరు : ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయ దుందుభి మోగించారని తిరు వూరు శ్రీనిధి కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీ నివాసరావు తెలిపారు. 1000 మార్కు లకు గాను ఎంపిసిలో బీమా రోహిత్ 987, బైపిసి లో అంకిరెడ్డి వర్ష 987 మార్కులు సా ధించి తిరువూరు డివి జన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలి చారన్నారు. సిఈసిలో గుంటి ఉమా 946 మార్కులు సాధించినట్లు తెలి పారు. మొదటి సంవత్సరం విద్యార్థు లు 470 మార్కులకు గాను ఎంపిసిలో కోలా కేశవ్ 460, బైపిసి లో 440 మా ర్కులకు గాను తేలూరి హిమబిం దు 411, సిఇ సిలో 500 మార్కులకు గాను వేల్పుల స్వప్న 425 మార్కులు సాధించినట్లు ప్రినిపాల్ చెప్పారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ పసుమ ర్తి వెంకటేశ్వరరావు, ఊటుకూరు సుబ్ర హ్మణ్యం, పి.నాగేశ్వరరావు, కిషోర్ తదితరులు అభినందించారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని కాకాని నగర్ కు చెందిన గజ్జ హేమంత్, గజ్జ వేణు అదేవిధంగా ధనంబోర్డుకి చెందిన విగ్నేష్, అశోక్ లు ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆయన తనయులు, నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, పాటి సాంబ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆద్వర్యంలో నిర్వ హిస్తున్న ప్రత్యేక శిబిరంలో శుక్రవారం వడదెబ్బ తీవ్రత తీసుకోవలసిన జాగ్రత్తలు అంశానికి సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జాకీర్ హు స్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహభాష మాట్లాడుతూ వడదెబ్బకు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి తలనొప్పి వాంతు విరోచనాలతో నిరసించి పోతారని అన్నారు. కొన్నిసార్లు ప్రాణా పాయం కూడా సంభవించవచ్చునని అన్నారు. వడదెబ్బ నుండి రక్షణకు తలమీద టోపి కానీ గొడుగు గాని వాడాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలన్నారు. కూల డ్రింక్‌లకు బదులుగా కొబ్బరిబొండం మజ్జిగ తాగాలన్నారు. 8వ డివిజన్ కౌన్సిలర్ షీనాబేగం కరపత్రాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఇళ్ళలో తల్లులు తమ పిల్లలు కుటుంబ సభ్యులు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ఆర్యవైశ్య కళ్యాణమండపం రోడ్డు వెంపాట వారి సందు పంజా సెంటర్లలో కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగుల్‌మీరా మస్తాన్‌వలీ జాఫర్ సాదిక్ ఎంఎ బేగ్ హైకోర్టు న్యాయవాది బి సుధీర్‌కుమార్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి-తిరువూరు : జాతీయ సమైక్యతకు, సోదరభావం పెంపొందించడానికి హిందీ భాష దోహ దం చేస్తుందని మునకుళ్ల జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బివివి. భద్రరావు అన్నారు. ఫిబ్రవరిలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన ప్రాధ మిక, మధ్యమ పరీక్షలలో ఉత్తీర్ణులు అయిన పాఠశాల విద్యార్థినులకు హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చి వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యా ర్థినులను ప్రధానోపాధ్యాయుడు, ఉపా ధ్యాయులు అభినందించారు.


సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి -నందిగామ : దళితులకు ద్రోహం చేయడంలో ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ మొదటిస్థానంలో ఉన్నారని నందిగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాయకులు నారా లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. స్థాయి మరిచి గౌరవ ప్రతిపక్ష అధినాయకుడిపై చాలెంజ్ లు విసరడం ఆకాశం మీద ఉమ్మేసే ప్రయత్నం లాంటిదే అన్నారు .

చిన్న మధ్యతరహా సంస్థల ప్రోత్సాహంతోనే

పారిశ్రామిక రంగ పురోగతి

• ఘనంగా గ్లోబల్ ఫుడ్ భాస్కెట్ 2023 సదస్సు


ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహంతోనే పారిశ్రామిక రంగం అభివద్ధిని సాధిస్తుందని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజీ (డిజైన్, మాన్యుప్యాక్చరింగ్ – కర్నూలు) డైరెక్టర్ అచార్య డివిఎల్ఎన్ సోమయాజులు అన్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని వేదిక ఫంక్షన్ హాలులో ఎంఎస్ ఎంఇ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ 2023 వర్క్ షాపులో గ్లోబల్ టెక్నాలజీ ఇంటర్వెన్షన్స్ అండ్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ – ఫుడ్ వాల్యూ చైన్' అనే అంశంపై జరిగిన చర్చలో ఆయన కీలకోపన్యాసం చేసారు. ఈ సందర్భంగా అచార్య సోమయాజులు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక ఆలంబనగా ఆహర పరిశ్రమ కొత్త రూపును సంతరించుకుంటుందన్నారు. విలువ అధారిత ఆహార ఉత్పత్తులతో మంచి అదాయం గడించవచ్చున్నారు. తినటానికి సిద్ధంగా ఉన్న ఆహారానికి మంచి గిరాకీ ఉందని , ప్రత్యేకించి రసాయన రహిత అర్గానిక్ ఫుడ్ అంతర్జాతీయ ఆమోదాన్ని పొందిందని వివరించారు. ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజీ (డిజైన్, మాన్యుప్యాక్చరింగ్ – కర్నూలు) రిజిస్ట్రార్ కె గురుమూర్తి మాట్లాడుతూ మెరుగైన ప్యాకేజింగ్ ద్వారా వినియోగదారులను ఆకర్షించవచ్చున్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల వారు తమ ఉత్పత్తుల పరంగా నవ్యత, నాణ్యతతో పాటు అంతర్జాతీ ప్రమాణాల మేరకు ప్యాకింగ్ చేయాలన్నారు. వెనుకబడిన, అభివద్ధి చెందిన ప్రాంతాల అనుసంధానం ద్వారా ఆహారం, అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించటం అనే అంశం పై జరిగిన చర్చకు గురుమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. కర్నూలు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజీ (డిజైన్, మాన్యుప్యాక్చరింగ్) సంస్థను సాంకేతిక విద్య పరంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థగా తీర్చిదిద్దుతున్నందుకు అచార్య సోమయాజులు ఈ సందర్భంగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు. ఉదయం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇసిసి ఛైర్మన్ దేవరాజ్ దాసరి, డబ్ల్యుఎఎస్ఎంఇ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సంజీవ్ లాయెక్ తదితరులతో పాటు, విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శన ఆహుతులను అలరించింది.



పెండింగ్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు

పామర్రు : రాష్ట్రంలో రైతుల వద్ద పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్‌చేశారు. పామర్రులోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణాజిల్లా అధికార



మాట్లాడుతున్న ఎం.హరిబాబు

యంత్రాంగం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ క్రాఫ్, దిగుబడుల అంచనాలు ప్రభుత్వం వద్ద లెక్కలు ఉన్నాయన్నారు. దానికి అనుగుణంగా జిల్లా అధికారులు ప్రభుత్వం నుండి టార్గెట్ లక్ష్యానికి అనుగుణంగా అనుమతులు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. రైతు, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో ధాన్యం రైతుల సమస్యలపై అనేక రూపాల్లో పోరాటాలు చేశామన్నారు. మిగిలిన ధాన్యాన్ని కొనాలని కోరుతుంటే ఆఫ్లైన్లో మిల్లులకు తోలుకోవాలనీ, గవర్నమెంట్ టార్గెట్ ఇచ్చిన తర్వాత సైట్ ఓపెన్ అయిన తర్వాత వివరాలను ఆన్లైన్లోకి ఎక్కిస్తామని అధికారులు హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చిన అధికారులు నేడు రైతులకు తెలియజేయకుండా అమ్మిన దాన్యం వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేయాలని మాట మారుస్తుండటం సరికాదన్నారు. ఇప్పటికీ మిగిలిన వరి కుప్పలను సర్వే చేసి జియో ట్యాగ్ చేసి వారికి మాత్రమే అమ్మకానికి అనుమతించారన్నారు. ఇలాంటి సమస్యలు రాష్ట్రంలో ఒక్క కృష్ణాజిల్లాలోనే ఉన్నాయన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మార్కెటింగ్, సివిల్ సప్లయిస్ జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. తాము గట్టిగా నిలదీస్తే క్రింది స్థాయి అధికారులు, రైతు భరోసా కేంద్రాల్లోని గుమస్తాలపై ఆ నెపాన్ని నెట్టేస్తుండటం సరికాదన్నారు. ఉధాహరణకు కనుమూరు గ్రామంలో 1350 ఎకరాలు 530 రైతుల పేర్లతో ఈక్రాఫ్ నమోదైందన్నారు. ఎకరాకు 35 బస్తాలు దిగుబడి చొప్పున మొత్తం రూ.47,250 వస్తాయన్నారు. 257 మంది రైతులు సుమారు 25వేల బస్తాలను విక్రయించారన్నారు. 125 మంది రైతులు ఆఫ్ లైన్‌లో ధాన్యాన్ని అమ్ముకున్నారన్నారు. అయినా ఇంకా సుమారు 140 మంది రైతులు వద్ద ధాన్యం మిగిలే ఉందన్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన మిల్లు యజమానులపై అధికారులు నెపాన్ని మోపుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ఏవిధంగా పనిచేస్తుందని ప్రశ్నించారు. కనుమూరు గ్రామం లాంటి పరిస్థితులు పామర్రు మండలంలోని పామర్రు, పోలవరం, ఉండ్రపూడి, జుజ్జువరం తదితర ప్రాంతాల్లోనూ ఉందన్నారు. పైగా అధికారులు మిల్లు యజమానులతో మాట్లాడి ఏదో ఒక రేటు ఇప్పిస్తామని రైతులతో అంటున్నారన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు భట్టిప్రోలు పంచాయతీలు పెట్టి రేటు పరిష్కారం చేస్తామని చెప్పటం శోచనీయమన్నారు. పురుగుమందులు, యంత్రాలకు అవసరమైన డబ్బులను బయట వడ్డీలకు తెచ్చి రైతులు, కూలీలు చెల్లిస్తున్నారన్నారు. ధాన్యాన్ని మిల్లులకు తోలినప్పటికీ డబ్బులు చేతికి అందగా అనేక ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రంగారావు, ప్రజా సంఘాల నాయకులు కె.నాగభూషణం. ఒడుగు గంగాధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో వికెఆర్ విజయకేతనం

ప్రజాశక్తి-గన్నవరం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గన్నవరం వికెఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి, జివిఎల్ఎస్ఎన్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ప్రతి







ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎంపీసీ బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో గుర్తింపు పొందినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కె. రెహాన్ 976/1000, జి.యుక్త 958/1000, ఆర్.దివ్యశ్రీ 933/1000, ఎస్‌డి సాలు 932/1000, మరో 15 మంది 900కు పైగా మార్కులు సాధించారన్నారు. బైపీసీలో కె.దీపు 959/1000, ఎ.రూప 912/1000, మరో 10 మంది 900కు పైగా మార్కులు పొందారన్నారు. సీఈసీలో ఎం.యామిని 918/1000 మార్కులు పొందారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో కూడా 400 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 35కు పైగా ఉన్నారని వివరించారు. అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల శిక్షణలో విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ర్యాంకులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. తక్కువ ఫీజులతో కార్పొరేట్ ధీటుగా ఫలితాలు సాధించడం ద్వారా వీకేఆర్ కళాశాల ఖ్యాతి జిల్లా వ్యాప్తంగా ఇనుమడిస్తున్నట్లు వారు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎంతో శ్రమించి పాఠాలు బోధించిన అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గన్నవరం : గతేడాది పనులు చేసిన ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకుండా పెండింగ్ పెట్టిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వాటిని చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గన్నవరం మండలం గన్నవరం, పురుషోత్తపట్నం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆన్లైన్లో తప్పులు పడి కొంతమందికి వేతనాలు రాలేదన్నారు. ఉపాధి పనులు పూర్తిగా చేసిన కూలీలకు



మాట్లాడుతున్న కె.వెంకటేశ్వరరావు

పూర్తిగా ఇవ్వడం లేదన్నారు. కొంతమందికి వంద రూపాయలు కూడా రాని పరిస్థితి ఉందని కూలీలు తెలిపారన్నారు. ఉపాధి పథకాన్ని పూర్తిగా ఎత్తేయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమం చేయాలన్నారు. గ్రామాల్లో పెత్తందారులు ఉపాధి పనులు లేకుండా చేయాలని, ఆ పనులు ఉండటం వల్ల కూలీలు తమ పనులు చేయడం లేదని వాదన వినిపిస్తున్నారని ఇది సరికాదన్నారు. కొంతమంది ప్రభుత్వానికి లేఖలు కూడా రాస్తున్న పరిస్థితి ఉందని కూలీలు బృందం దృష్టికి తెచ్చారు. రోజు వేతనం రూ.600 వచ్చేలా చూడాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఆంజనేయులు, ఏసుదాసు, మరియదాసు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, అంతోని తదితరులు పాల్గొన్నారు.

సర్వే పనులు సమర్ధవంతంగా చేయాలి

గన్నవరం (ఉంగుటూరు) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు తీరుపై జరుగుతున్న సర్వేపనులు సమర్ధవంతంగా పూర్తిచేయాలని ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు కోరారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి, వేంపాడు గ్రామ సచివాలయంలో ఎస్‌డిజి సర్వే, ఆయుష్మాన్ భారత్ కార్డు జనరేషన్‌పై సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రసాద్, ఎం.అమీర్ బాష, ఇఒ (పిఆర్ అండ్ఆర్‌డి), సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనారు.



10లోగా అక్రిడిటేషన్లకు దరఖాస్తులు సమర్పించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ

2023-24 సంవత్సరాలకు కృష్ణాజిల్లాలోని పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేందుకు మే 10వ తేదీలోపు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్, న్యూస్ ఏజెన్సీ జర్నలిస్టులు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ పి.రాజాబాబు, ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఢిల్లీరావు వేర్వేరు ప్రకటనల్లో కోరారు. శనివారం నుంచి దరఖాస్తులను http:// www.ipr.ap.gov.in నమోదు చేసుకోవాలని కోరారు. జీవో 38 మేరకు 2 సంవత్సరాల వ్యవధితో (2023-24) అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. యడం జరుగుతుందన్నారు.పీడీఎఫ్ ఫార్మెట్లో, ఫోటో ను జేపిజీ, సిగ్నేచర్ ను పి.ఎన్.జి ఫార్మెట్ లో డాక్యుమెంట్లని జత పరచి అప్లోడ్ చేయాలని వారు కోరారు. సమాచారశాఖ ఆన్లైన్ వెబ్ సైట్‌లో నమోదు పూర్తయ్యాక, సంబంధించిన వివరాలను అప్ లోడ్ చేసుకొని, ఆ తదుపరి ప్రింట్ డాక్యుమెంట్ కాపీలను, జత పరచిన పత్రాలతో దరఖాస్తు,ఆధార్ కార్డ్ నకలు కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని, ఎన్‌టిఆర్‌జిల్లా విజయవాడలోని సమాచార పౌర సంబంధాల కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు.

సమయస్ఫూర్తి మరువలేనిది : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

అనుకూల, ప్రతికూల పరిస్థితులలో అధికారులు చూపిన సమయస్ఫూర్తి మరువలేనిదని జిల్లా ఎస్పీ పి.జాషువా తెలిపారు. జిల్లాలో విశిష్ట సేవలందించి బదిలీపై వెళ్తున్న నలుగురు డిఎస్పీలకు, ఇద్దరు ఇన్స్పెక్టర్లకు స్థానిక పోలీసు కార్యాలయంలో ఎస్పీ శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 77 మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుదీర్ఘకాలం పాటు సేవలందించిన నలుగురు డిఎస్పీలు కె విజయ పాల్ (గన్నవరం), మహబూబ్ బాషా (అవనిగడ్డ), షేక్ మాసుం భాష (మచిలీపట్నం), సత్యానందం (గుడివాడ)లకు, సాధారణ బదిలీల్లో భాగంగా స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి విభాగాలలో విధులు నిర్వర్తించి ఇతర విభాగాలకు బదిలీపై వెళ్తున్న ఇన్స్పెక్టర్లు కే శ్రీనివాసరావు, ఏవీఎస్ రామకృష్ణల సేవలు అభినందనీయమన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రతి ఒక్క పోలీస్ అధికారి అందించిన సహకారం మరువలేనిదన్నారు. అనంతరం డిఎస్పిలు, ఇన్స్పెక్టర్లకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. బదిలీపై వెళ్తున్న అధికారులు జిల్లాతో గల అనుబంధాన్ని, చేసిన సేవలు, తమతోటి సిబ్బంది అందించిన సహకారాలు పోలీసు అధికారులు, సిబ్బందితో పంచుకున్నారు.



బదిలీపై వెళ్తున్న బందరు డిఎస్‌పి మహబూబ్‌భాషను సత్కరిస్తున్న జిల్లా ఎస్‌పి జాషువా

ప్రమాదభరితంగా రామకృష్ణాపురం రోడ్డు

ప్రజాశక్తి-కోడూరు

మండల కేంద్రమైన కోడూరు నుండి రామకృష్ణాపురం వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని, ఇరాలి, ఊటగుండం, బసవానిపాలెం, గ్రామల ప్రజలు ఏ పని కోసమైనా నిత్యం ఈ రహదారి వెంబడే రాకపోకలు సాగించాల్సివుంది. పరిమితికి మించి, బరువు వేసుకొని భారీ వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగించటం ఎంతో ప్రమాదభరితం. శిథిలమైన ఈ రోడ్డును ఆధునీకరించాలని



అధ్వానంగా తయారైన రోడ్డు

స్థానికులు కోరుతున్నారు. రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, సంబంధిత అధికారుల స్పందించి కనీస మరమ్మతులైన చేపట్టాలని కోరుతున్నారు. మండలంలోని పలు రోడ్లు ఇలాగా దుస్థితిలో ఉన్నాయి. గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజానీకం రాకపోకలు సాగించటానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులకు గురైన రోడ్లను ఆధునీకరించాలని కోరుతున్నారు.

కార్మికుల సమస్యలపై పని చేసిన సుబ్బారావు

ప్రజాశక్తి-విజయవాడ: మునిసిపల్ కార్మికుల హక్కుల కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ధన్యజీవి సుబ్బారావు అని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గొల్లపల్లి సుబ్బారావు సంస్మరణ సభ జరిగింది. దీనికి ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కె నాగభూషణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం, పేద ప్రజల విముక్తి కోసం జీవితాంతం పాటుపడిన నాయకులు సుబ్బారావు అని పేర్కొన్నారు. గొల్లపల్లి సుబ్బారావు కాకినాడలో జన్మించినప్పటికీ విశాఖపట్నం బిహెచ్‌హెచ్‌పివిలో ఉద్యోగిగా పని చేస్తూ కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షితుడైన గాజువాక ప్రాంతంలో నిరుపేదలకు గుడిసెలు ఏర్పాటు చేయడం, పంచాయతీ కార్మికులు, ముఠా కార్మికులు, తోపుడుబండ్ల కార్మికులు తదితర కార్మికులసమస్యల పరిష్కారానికి సుబ్బారావు ఎనలేని సేవలందించారని అన్నారు. గత 20 ఏళ్లగా గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న వేలాది మంది మునిసిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఈపిఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు అమలు కోసం కార్మికులందరినీ కూడగట్టి రాజీలేని పోరాటాలు నడపడంలో సుబ్బారావు కీలకమైన పాత్ర పోషించారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి దాక పట్టుదలతో కృషి చేశారన్నారు. సుబ్బారావు ఆశయ సాధన కోసం మునిసిపల్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆయన చూపిన బాటలో పయనిస్తుందని



తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నట్లు ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు భార్య మణి, ఉపాధ్యక్షులు కె సామ్రాజ్యం, బి సోమయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు ఆర్‌వి నరసింహారావు, నూర్ మహ్మద్, దయా రమాదేవి, నాయకులు ఎస్ జ్యోతిబాస్, టి నూకరాజు, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సుబ్బారావు చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఘనంగా చింతామణి నాటక రచయిత కాళ్లకూరి జయంతి

ప్రజాశక్తి-విజయవాడ : చింతామణి నాటక రచయిత కాళ్లకూరి నారాయయణరావు జయంతి సందర్భంగా విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి చింతామణి పాత్రధారి జి.రత్నశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ నాటకాన్ని ప్రభుత్వం నిషేధించడంపై స్పందిస్తూ కళాకారులు జీవనోపాధి కోల్పోయారని, సమాజాలు వీధిన పడ్డాయని అన్నారు. అనంతరం కొద్దిసేపు నిరసన తెలిపారు. కళాకారుల ఇబ్బందులు అర్థంచేసుకొని నాటకంపై నిషేధం ఎత్తివేసి కళాకారులకు జీవనోపాధి కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళాకారులు సాంబశివరావు, చింతా వెంకటేశ్వర్లు, కె.సత్యబాబు, పాలగాని ఫణి శంకర్, లక్ష్మీకరుణ, ఎం.రమణి పాల్గొన్నారు.

హత్య కేసులో భార్యకు జీవితఖైదు

ప్రజాశక్తి-విజయవాడ: మైలవరం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ జమలమ్మ తన భర్తను హత్య చేసిన కేసులో శుక్రవారం 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.లక్ష్మి జీవితఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఓ పథకం ప్రకారం 2016 నవంబర్ 15న పినైనవరం గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆ గదిలో దిగిన అదే రోజు రాత్రి జమలమ్మ భర్త ఏడుకొండలను ఒడియార్ గణేష్ , బాలసాని తిరుపతిల సహాయంతో హత్య చేసింది. ఎవరికీ అనుమానం రాకుండా ఇంటికి తాళం వేసి అక్కడ నుండి మైలవరం వెళ్లిపోయింది. ఈ కేసులో జమలమ్మ నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.



4వ డివిజన్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: పెండింగ్‌లో ఉన్న డివిజన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని 4వ డివిజన్ టిడిపి సీనియర్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం విఎంసిలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌ను కార్పొరేటర్ కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ...4వ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులను ఆదేశించాలని కోరారు. వరలక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులను పూర్తి చేసేందుకు వ్యయం అంచనాలను తయారు చేయించాలని కోరారు. అలాగే పార్కుల అభివృద్ధికి, డ్రైన్స్‌లో డీసిల్టింగ్ వర్క పూర్తి చేసేందుకు, వాటర్ సమస్య తలెత్తకుండా తదితర సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కోరారు. అలాగే ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) తన ఎంపి ల్యాడ్స్ నుంచి తన డివిజన్‌కు కేటాయిస్తామన్న నిధులకు సంబంధించి అంచనాలు తయారు చేయించి, వర్క్‌ను పూర్తి చేసే విధంగా ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సత్వరమే 4వ డివిజన్‌లో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీనిచ్చారు.

నలుగురు నగర బహిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా చేస్తున్న పటమటకు చెందిన వల్లభనేని ప్రభుదాస్,కృష్ణలంకకు చెందిన సాలి వెంకటేష్, షేక్ కరిముల్లా, టూటౌన్‌కు చెందిన షేక్ సలీంలను నగరం నుండి బహిష్కరిస్తున్నట్లు సిపి కాంతిరాణా టాటా శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు నగరం నుంచి మొత్తం 26 మందిని బహిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగిందన్నారు. వారు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మొదటిపేజీ తరువాయి

యుగ పురుషుడు ఎన్‌టిఆర్

ఎన్టీఆర్‌ని చూస్తున్నానన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని ఇచ్చే వరకు తెలుగు ప్రజలు అడుగుతూనే ఉంటారని అన్నారు. భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి ఎన్‌టిఆర్ అని, ఆయన ఒక వ్యక్తికాదు శక్తి అన్నారు. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ స్ఫూర్తి ఉంటుందని అన్నారు. ఎన్‌టిఆర్ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని, దేశ రాజకీయాల్లో మార్పు తేవాలని సంకల్పించారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కాపాడటం కోసం రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల అంకురార్పణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రజనీకాంత్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. మంచి మానవత్వం ఉన్న వ్యక్తి రజనీకాంత్ అన్నారు. ఆయనకు జపాన్‌లో కూడా అభిమానులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు బాలకృష్ణతో పాటు ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ ప్రసంగాలపై రెండు పుస్తకాలు విడుదల చేశారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి విమానంలో వచ్చిన రజినీకాంత్, నందమూరి బాలకృష్ణలకు గన్నవరం విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు.

త్వరలోనే టిడ్కో గృహాల పంపిణీ

అవనిగడ్డ, పామర్రు ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్, వైఎస్సార్‌సిపి జిల్లా కో ఆర్డినేటర్ అయోధ్యరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పి జాషువా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ పేరుతో అధికారం కోసం బాబు డ్రామా

టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావుపై చంద్రబాబుకు ఎలాంటి ప్రేమ లేదని , ఆయన పేరును ఉపయోగించుకుని తిరిగి అధికారంలోకి రావడానికే ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల పేరుతో డ్రామా ఆడుతున్నారని రోజా విమర్శించారు. ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచి ఆయన పార్టీని , ఆయన పార్టీ డిపాజిట్లను లాక్కుని, అసెంబ్లీలో మాట్లాడేందుకు కనీసం మైక్ ఇవ్వకుండా ఆయన చావుకు కారణమైన వారు ఈ రోజు శతజయంతి ఉత్సవాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భార్యను చూసుకోని వాడు దేశాన్ని ఏమి పరిపాలిస్తాడని గతంలో మోడీని చంద్రబాబు విమర్శించిన సంగతిని గుర్తు చేశారు. ఈ రోజు మళ్ళీ విజన్ ఉన్న నాయకుడు మోడీ అని , ఆయన వెంటనడవడానికి నేను రెడీ అంటూ జాతీయ మీడియాకు చంద్రబాబు చెప్పి రావడాన్ని చూస్తే ఆయన ఎంత పెద్ద డ్రామా ఆర్టిస్టో అర్థం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే చంద్రబాబుకు ఎన్‌టిఆర్ గుర్తుకు వస్తారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్నా ఒక్క జిల్లాకు ఎన్‌టిఆర్ పేరును పెట్టలేదని, ఆయన పేరు మీద ఎన్‌టిఆర్ పుట్టిన జిల్లాలో ఒక్కటీ చేయలేదన్నారు. ఎన్‌టిఆర్ పుట్టిన జిల్లాకు మెడికల్ కాలేజీ కావాలన్నా జగన్ తీసుకు వస్తున్నారన్నారు.

డిఎస్‌పిపై మంత్రి జోగి రమేష్ ఆగ్రహం

మచిలీపట్నం డిఎస్పీ మాసుం బాషాపై రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఇంచార్జ్ మంత్రి రోజాకు స్వాగతం పలుకుతున్న సందర్భంలో అక్కడికి వచ్చిన డిఎస్పీని పక్కకి పో నువ్వు అని ఆదేశించారు. ఈ సమావేశానికి వస్తున్న జిల్లా ఎస్పీకి జాషువాను డిఎస్పీ లోపలకు పంపే ప్రయత్నంలో మంత్రిని గమనించకుండా గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలకడానికి వచ్చిన వారిని పక్కకు వెళ్ళాలని డిఎస్పీ చెప్పడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

రైతులకు అందుబాటులో ఉండాలి

దళారులతో సరైన ధర రాక చాలా ఇబ్బంది పడ్డారన్నారు. జిల్లాలో ఆరు లక్షల టన్నుల ధాన్యాన్ని చాలా పక్కాగా సేకరించామన్నారు. ఇంకా 20 వేల టన్నులు సేకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్.బి.కెలలో 44,430 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి మచిలీపట్నం వరకు ఉన్న ప్రధాన కాలువ ద్వారా నీరు చివరి ఆయకట్టు వరకు సరిగా అందడం లేదని పంట కాలువల్లో పూడికలు తీయడంతో పాటు కట్టల ఎత్తు పెంచాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా సున్నా వడ్డీ రైతులకు రావాల్సి ఉందని అది సత్వరమే అందేలా చూడాలన్నారు. కొందరు రైతు ప్రతినిధులు మాట్లాడుతూ ఉయ్యూరులో ప్రధాన కాలువ గేట్లు దెబ్బతిన్నాయన్నారు. దాంతో పదివేల ఎకరాలు సాగు కావడం లేదన్నారు. వాటిని మరమ్మతు చేసి పునరుద్ధరించాలన్నారు. వడ్లమాను మేజర్ డ్రైన్ పూడిక తీయాలని మరికొందరు రైతు ప్రతినిధులు కోరారు. తొలుత జిల్లా వ్యవసాయ అధికారి గత సమావేశంలో వచ్చిన సమస్యలపై వివరించారు. జిల్లాలో దాన్యం సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 17 నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రారంభించామన్నారు. రైస్ మిల్లులకు ధాన్యం తరలించి ఆఫ్లైన్లో బి రిజిస్టర్‌లో నమోదు చేసిన వారికి ఆయా రైస్ మిల్లర్లే చెల్లింపులు జరుపుతారన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రుతుపవనాలకు ముందే విత్తుట కరపత్రాలను, ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు గోడ పత్రాలను జిల్లా కలెక్టర్, చైర్మన్, సంయుక్త కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయభారతి, డిడి మనోహర్రావు, ఏడి మనిధర్, ఎల్ డి ఎం సాయిరాం, నాబార్డ్ డీడీఎం మిలింద్ చౌసల్కార్, ఆత్మ పిడి వి నరసింహారావు, జిల్లా పశుసంవర్ధక అధికారి చంద్రశేఖర రావు, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, ఉద్యాన అధికారి జే. జ్యోతి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్యనారాయణ, మార్కెటింగ్ అధికారి నిత్యానందం, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీధర్,జలవనరుల అధికారి శ్రీనివాసరావు, విద్యుత్ అధికారి మురళీమోహన్, మార్క్‌ఫెడ్ డి ఎం మురళీకృష్ణ, ఏపీ సీడ్స్ డిఎం జే అనిత, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, డిసిఓ ఫణి కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షులు వీరయ్య చౌదరి, శాస్త్రవేత్తలు పలువురు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్క్ చూపిన ప్రాంతాలు రెడ్ జోన్‌కాదు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రెడ్ మార్క్ చూపిన ప్రాంతాలు రెడ్ జోన్లో ఉంచినట్లు కాదని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తన చాంబర్‌లో మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) అధికారులతో సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. ముడా అధికారులతో సమీక్షించి ముడాలో కొనసాగుతున్న కార్యకలాపాలు, ఇప్పటివరకు సేకరించిన భూమి వివరాలు, మాస్టర్ ప్లానింగ్ తదితర అంశాలపై ఆయన చర్చించారు. బందరు పోర్టు నిమిత్తం 6 గ్రామాల్లో 639 ఎకరాల భూమిని కొనుగోలు చేయగా, అందులో 55 ఎకరాలను రోడ్డు కం రైలు మార్గానికి ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మాస్టర్ ప్లానింగ్ మ్యాప్లో 9 అంశాలకు సంబంధించిన భూములు, భవనాలకు వివిధ రంగుల్లో సూచించినారన్నారు. రెడ్ మార్క్ చూపిన ప్రాంతాలు రెడ్ జోన్లో ఉంచినట్లు కాదని కలెక్టరుకు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ముడా విసి కె. రాజ్యలక్ష్మీ, సెక్రటరీ సరళలత, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ సృజన పాల్గొన్నారు.

'న్యాయవాదుల గుమస్తాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా కోర్టులోని న్యాయవాద గుమస్తాల సంఘ కార్యాలయంలో శుక్రవారం న్యాయవాద గుమస్తాల సంఘ ఎన్నికలు జరిగినాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా పివిఎస్ రామకృష్ణుడు, ఉపాధ్యక్షుడిగా వై వి వి కృష్ణ మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పి.వి.ఫణి కుమార్, కోశాధికారిగా ఎం రాంబాబు, సభ్యులుగా పద్యాల రామకృష్ణ, ఎం.అక్బర్ హుస్సేన్, ఎం.యోగ సారధిలను న్యాయవాద గుమస్తాల సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో న్యాయవాద గుమస్తాల సంఘం నూతన అధ్యక్షుడు పివిఎస్ రామకృష్ణుడు, ప్రధాన కార్యదర్శి, పి.వి.ఫణి కుమార్ మాట్లాడుతూ న్యాయవాద గుమస్తాలు చాలీచాలని సంపాదనతో అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల గుమస్తాల సమస్యలైన వెల్ఫేర్ ఫండ్ తదితర విషయాలపై రాష్ట్ర న్యాయవాద గుమస్తాల సంఘంతో సంప్రదించి గుమస్తాల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిష్కరిస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, పివిఎస్ ఆర్ రామకృష్ణుడు, పి.వి. ఫణి కుమార్‌లను పలువురు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద గుమస్తాలు, సింగరాజు రాజా శ్రీనివాస్, దోమతోటి నాగేశ్వరరావు, వాడపల్లి సాయిబాబు, టి.బాబురావు, కె.యి రామాంజనేయులు, తాతా గోపి, జి. బుజ్జి బాబు, జీడివి నారాయణ, జి సుబ్బారావు, ఎస్ అంకాలరావు, సిహెచ్ జనార్ధన రావు, హెచ్ వి ఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ

గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామం నందు శుక్రవారం ఉపాధి హామీ పనుల కింద చేపడుతున్న పంట బోధి తవ్వకం పనులను, డ్వామా నర్సరీ మొక్కల పెంపకం పనులను ఎంపీడీవో కుమారి అనిగాని వెంకటరమణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఇంచార్జి హౌసింగ్ ఏ.ఈ డి.పద్మ, పంచాయతీ కార్యదర్శి పి. జనార్దన్ రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కే.వినయ్ కుమార్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వితంతువులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పంచాయతీ శివారు సీతాయలంక లోని సెయింట్ ఆన్స్ సంస్థ ద్వారా 63 మంది వితంతువులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సెయింట్ ఆన్స్ హాస్పటల్ వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆదర్శ పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం లోని 63 మంది వితంతువులకు సెయింట్ ఆన్స్ సుపీరియర్ సిస్టర్ మౌళి థామస్ నిత్యవసర వస్తువులను అందించారు. మదర్ వీబ్బర్ట్ చిత్రపటానికి మౌళి థామస్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఇన్చార్జ్ సిస్టర్ ఏసు మరియా తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మతోన్మాద చర్యలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. **కోడూరు** : కోడూరు ప్రధాన సెంటర్లో శుక్రవారం జరిగిన ప్రచార బేరి సభలో సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడారు. బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి





కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.తాతారావు, అవనిగడ్డ నియోజకవర్గం సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఉయ్యూరు**: మండలంలోని పెదఓగిరాల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరీ కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివ నాగేంద్రం మాట్లాడారు. మోడీ పాలనలో మన దేశ భవిష్యత్తు చీకటమయం అవుతుందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.రాజేష్, నాయకులు సువర్ణ రాజు, బసవయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ** : సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార బేరి అవనిగడ్డకు చేరుకుంది. అవనిగడ్డ ప్రధాన కూడలిలో నాయకులు మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యద్దనపూడి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సిపిఐ జిల్లా సంయుక్త కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, వాకా రామచంద్రరావు, పోలాబత్తిన మోహన్‌రావు, ఆవుల బసవయ్య, ఎండి కరిముల్లా, సిపిఐ నాయకులు వాసు కోటేశ్వరరావు, పి.ప్రభాకరరావు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తుంగల హరిబాబు, కొట్టి రఘురామ్ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో



2023-24 సంవత్సరానికి బార్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యుల ఎన్నిక నిర్వహించారు. 365 మంది సభ్యులు ఉండగా 296 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. ఉపాధ్యక్షునిగా మట్టా వెంకట సుబ్బారావు, కోశాధికారిగా ఎమ్మెస్ వీఎల్ఎన్ఎస్ ఫణికుమార్, కార్యదర్శిగా సర్వా లలిత కుమారి, లైబ్రరీ కార్యదర్శి పసుమర్తి సూర్యప్రకాశరావు, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి పెరుమాళ్ళ రూపారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కె సత్యలోకేష్, కె పవన్ కుమార్, తాతా గోపి, బి పుల్లారావ్ భగత్, సాక్షి శశి శ్రీ, పి నరసింహమూర్తి, ఎస్ రమాదేవి, కె నాగ ఆంజనేయులు, కె నాగ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా విజమూరి శివరామ్ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

లాభాల బాటలో ఎస్‌బిఐ : ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - మొవ్వ

భారతీయ స్టేట్ బ్యాంకు రూ.41 వేల కోట్ల నికర లాభాలతో బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. భారతీయస్టేట్ బ్యాంకు కూచిపూడి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన అవుట్ రీచ్ ప్రోగ్రాం'(గ్రామ రాత్రి శిబిరం) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఖాతాదారుల సేవలో బ్యాంకు పాలు పంచుకోవాలని సూచించారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా పంపిణీ చేసే రుణాలకు ఏ విధమైన హామీలు లేకుండా ఇచ్చి లబ్దిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రూ.46.43కోట్ల విలువైన చెక్కును లబ్దిదారులకు అందజేశారు. బ్యాంకు మేనేజర్ జి.సుమతి స్వాగతంపలికినఈ కార్యక్రమంలో డిజిఎంలు వి.హేమ, అంబటి వెంకటరామయ్య, కే



రంగరాజన్, ఆర్ ఎం ఫణి రామ్ కుమార్, అష్టాక్షరి జీయర్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతారవి బాలకృష్ణ విద్యార్థులు ప్రదర్శించిన అన్నమయ్య కీర్తన సభికులను అలరింపజేసింది. కూచిపూడి ఎస్ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా గోపూజ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను నిర్వహించారు. బ్యాంకు అధికారులు అతిథులను ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే సహా పలువురిపై పాత కేసులు కొట్టివేత

ప్రజాశక్తి-అవనిగడ్డ

గత ప్రభుత్వ కాలంలో రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఆందోళన చేసిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పై గతంలో పెట్టిన రెండు కేసులను కొట్టివేస్తూ స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజన్ ప్రకాష్ కొట్టివేస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. 2017 నవంబర్ 10వ తేదీన కోడూరు మండలం విశ్వనాథపల్లి కొత్తపాలెం లాకుల వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు, ఇతర వామపక్ష పార్టీ నాయకులు రైతులతో కలసి సాగునీరు సక్రమంగా అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది సాక్షులను విచారించిన మేజిస్ట్రేట్ రాజన్ ప్రకాష్ సరైన సాక్షాధారాలు లేనందున కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.ఈ కేసులో ఎమ్మెల్యే రమేష్ బాబు తో పాటు సిపిఎం నాయకులు ఆవుల బసవయ్య, జనశక్తి, రైతుకూలీ సంఘం నాయకులు సింగోతు నాగేంద్రం, లంకె భాస్కరరావు, బావిశెట్టి పులింద్రావు, కొండవీటి వీర వెంకటనారాయణ, యలవర్తి నాంచారయ్య, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె చంద్రశేఖరరావు, రేపల్లె పిచ్చేశ్వరరావు, నలుకుర్తి రమేష్, యలవర్తి నాగేంద్రం, నడకుదుటి శ్రీనివాసరావులపై సాక్షాధారాలు లేనందున కేసు కొట్టి వేశారు. మరో కేసుకు సంబంధించి రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని 2018లో కోడూరు బొమ్మల సెంటర్లో అక్టోబర్ 15వ తేదీన ఆందోళన చేశారు. ఈ కేసులో 8 మంది సాక్షులను విచారించిన మెజిస్ట్రేట్ రాజన్ ప్రకాష్ సరైన సాక్షాధారాలు లేనందున ఈ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఎమ్మెల్యే రమేష్ బాబు, రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, పరిచే మాధవరావు, కీర్తిశేషులు మాజీ ఎంపీపీ పోతబోయిన చిన్న వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ, కొక్కిలిగడ్డ శ్రీమన్నారాయణ, కొండవీటి వీర వెంకటనారాయణ, షేక్ జానీ, విశ్వనాథుని సత్యనారాయణ, రేపల్లె శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు ఆవుల బసవయ్య తదితర నాయకులు ఉండగా సరైన సాక్షాధారాలు లేవని కేసును కొట్టివేశారు.

మోపర్రు-విజరంపాడు రహదారికి మోక్షమెప్పుడో?

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని మోపర్రులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం ఉండటంతో విజరంపాడు గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మోపర్రు వెళ్లాలంటే సుమారు పది కిలోమీటర్లు వెళ్ళాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజరంపాడు నుండి వెంట్రప్రగడ రైల్వే గేట్ మీదగా శివాపురం, లక్ష్మీపురం, సోమవరప్పాడు, దోసపాడు రైల్వే గేటు మీదగా మోపర్రు సచివాలయానికి వెళ్ళాల్సి వస్తోందని పేర్కొన్నారు. మోపర్రు గ్రామస్తులుగానీ, అధికారులు గానీ, సచివాలయ సిబ్బందిగానీ, విజరంపాడు వెళ్లటానికి నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రెండు గ్రామాల మధ్యన



కోసూరి బాబురావు పొలం డొంకను రోడ్డుగా తయారు చేస్తే ఆ గ్రామానికి ఈ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్లు మాత్రమే దూరం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి ఈ రెండు గ్రామాల మధ్య మార్గాన్ని రోడ్డుగా నిర్మించి ఆయా గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు పొందుకోవడానికి సహకరిస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తిచేస్తున్నారు.

1 నుంచి వేసవి క్రీడా శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కార్యక్రమంలో భాగంగా మే 1న సాయంత్రం 3 గంటలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ ధనియాల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర, కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కబడ్డీ, ఫెన్సింగ్, హ్యాండ్ బాల్, క్రీడా అందాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వాలీ బాల్ క్రీడ శిక్షణ దావాజి గూడెం జె డి. పి. హై స్కూల్, పవర్ లిఫ్టింగ్ శిక్షణ కేసరపల్లి జె డ్.పి హై స్కూల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన బాల, బాలికలు, ఉదయం, సాయంత్రం జరిగే క్రీడా శిక్షణలో పాల్గొనవచ్చునని తెలిపారు. వివరాలకు సెల్ : 9490798909లో సంప్రదించాలని కోరారు. మే 1 నుండి 31 వరకు నెల రోజులు పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని వివరించారు.

అర్హులకు సకాలంలో సంక్షేమ ఫలాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

నవరత్నాలలో భాగంగా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సిఎం జగన్ సకాలంలో సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పంపిణీ చేయనున్న సంక్షేమ కేలండర్‌ను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఏ నెలలో ఏఏ సంక్షేమ పథకాల లబ్ది అందిస్తున్నామనే విషయాన్ని ముందుగానే ప్రకటించి ఇందుకు అనుగుణంగా సంక్షేమ కేలండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది గురించి ప్రజలకు తెలియజేసేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంక్షేమ కేలండర్‌ను ప్రదర్శించేలని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులనుకలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్, డిపిఆర్ఒ ఎస్.వి.మోహన్‌రావు, సూపర్ వైజర్ ఎ.సాయి బాబా, పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రాథమిక హక్కులను అమలు చేయాలి

వికలాంగులకు చట్టం ద్వారా కల్పించిన ప్రాథమిక హక్కులను అమలు చేయడంతో పాటు విద్య, వైద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేలా అధికారులు, కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ తొలి సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్ 25ను పారదర్శకంగా అమలు చేయడం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. వికలాంగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రత్యేక చికిత్స విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నోడల్ అధికారిని నియమించి కోరుకున్న పాఠశాల్లో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో వికలాంగులకు కేటాయించిన ఉద్యోగాలను భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వికలాంగులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారిని నియమిస్తామన్నారు. సమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రామ్ కుమార్, ఎల్‌డి యం కోటేశ్వరరావు, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కృష్ణకుమారి, ఎసిపి కె.వెంకటేశ్వరరావు, మెప్మా పిడి ఎస్ ఎన్ విశాలాక్షి, డిఆర్‌డిఎ డిపియం జె.శోభన్ బాబు, రవీంద్రబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



కేలండర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు



నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: క్రైస్తవ నాయకులు ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించాలని, వారి మాటతీరు, వారి ప్రవర్తన నడత అన్ని విషయాలలో క్రీస్తు మాదిరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ అన్నారు. నగరంలోని ఎరుషలేము ప్రార్థన మందిరం నందు ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ జనరల్ భాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ క్రీస్తు బోధనల గురించి ప్రతి ఒక్కరికీ తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల బిషప్ కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శిలకు నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిషప్స్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు బిషప్ రత్నకుమార్, అధ్యక్షులు బిషప్ బాలరాజు, ప్రదాన కార్యదర్శి బిషప్ వానాల, డేవిడ్ రాజు, కోశాధికారి బిషప్ విక్టర్ పాల్, సహ కార్యదర్శి బిషప్ బి.హెచ్. మోజెస్, బిషప్ నవీన్‌కుమార్, బిషప్ జార్జి పాపన్ తదితరులు పాల్గొన్నారు.

పెప్సి సరికొత్త ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వేసవి సందర్భంగా శీతల పానీయాలను అందించంలో అగ్రగామిగా ఉన్న పెప్సీ వినూత్నమైన ప్రచారం రైజ్ అప్ బేబీతో వినియోగదారుల వద్దకు వెళుతున్నట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ .కె. ఒక ప్రకటనలో తెలిపారు. ఈప్రచారంలో తమ సంస్థ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా సమంత వ్యవహరించనున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు వినూత్నంగా ప్రచారంలో ముందుకు వెళుతున్న తమ సంస్థ నూతన ప్రచారం తీసుకువచ్చినట్లు తెలిపారు.

మార్కెట్లోకి ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఫ్యాన్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఓరియంట్ ఎలక్ట్రిన్ నుండి బీఈఈ -5 స్టార్ రేటెడ్ ఫ్యాన్లను వేసవి సందర్భంగా మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సాదారణ ఫ్యాన్లతో పోలిస్తే ఓరియెంట్ యొక్క 5 స్టార్ రేటెడ్ బీఎల్‌డీసీ ఫ్యాన్లు 50 శాతం వరకు తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటాయని తెలిపారు. గాలి పంపిణీలో ఎలాంటి రాజీలేకుండా గణనీయంగా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని తెలియచేశారు. అత్యధిక రేటింగ్ బ్రష్‌లెస్ డైరెక్ట్ కంటెంట్ ఫ్యాన్లు అందిస్తాయన్నారు. సంప్రదాయ మోటార్స్‌లా కాకుండా విద్యుత్‌ను శాశ్వత అయస్కాంతాలు దీనిలో సరఫరా చేస్తాయన్నారు.ఇవి ఎలక్ట్రోమాగ్నెటిక్ ఇండక్షన్ కలిగి ఉంటాయని దీనికి తోడు బీఎల్‌డీసీ ఫ్యాన్లు అత్యధిక మన్నికను కలిగి ఉంటాయని తెలిపారు.

పేపర్లు, స్టేషనరీ వ్యాపారంలో అగ్రగామి ఐఎఫ్‌ఎల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అన్ని రకాల పేపర్లు, స్టేషనరీ వస్తువుల వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న ఐఎఫ్‌ఎల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఎగుమతులపై దృష్టి సారించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డోలార్ షా ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన సేవలను అందిస్తూ వినియోగదారుల మన్ననలను పొందిన తమ సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే పాఠశాలలకు రాత పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, బాండ్ పేపర్లు, కాపీ పేపర్లను సరఫరా చేయడంలో ముందుంటుందని తెలిపారు. కెనా దేశంలోని ఎగుమతులకు తమ సంస్థకు ఆర్డర్లు లభించాయని భవిష్యత్తులో తమ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

సిపికి పది ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్‌కు పది ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై కమిషనర్ క్రాంతిరాణా టాటా స్పందిస్తూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

5న గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మే 5వ తేదీ పౌర్ణమి రోజున ఉదయం 5.55 గంటలకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ తెలపారు. కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్) వద్ద ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కటేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా తొమ్మిది గంటలకు మహామండపం వద్దకు గిరిప్రదక్షిణ చేరుకుంటుందని తెలిపారు.

దుర్గగుడికి తరలివచ్చిన యాత్రికులు

శుక్రవారం కావడంతో దుర్గగుడికి యాత్రికులు పోటెత్తారు. అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం ఇతర సేవల్లో యాత్రికులు పాల్గొన్నారు. దుర్గమ్మను ఏపిఎస్ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జునరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆయనకు స్వాగతం పలికారు.



5000 మందికి అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీ కరుణ దాసు ఆధ్వర్యంలో జరుగుతున్న సహస్ర చండీ యాగం ప్రాంగణం శుక్రవారం వేలాది మందితో పోటెత్తింది. నగరానికి చెందిన ప్రముఖులు చలవాది ప్రకాష్ దంపతులు, గజ్జరపు సుహాసిని కుటుంబం, వైజాగ్‌కి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఆర్.వి.కే నాయుడు దంపతులు తదితరులు ఉభయ దాతల పూజల్లో పాల్గొన్నారు. చండీ పీఠం వద్ద ఏర్పాటు చేసిన కళా వేదికపై నగర వైసీపీ మహిళా మాజీ కన్వీనర్ లక్కంరాజు సునీత వ్యాఖ్యాతగా వ్యవహరించగా సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సుమారు ఐదు వేల మందికి అన్నదానం నిర్వహించారు. మాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ కోశాధికారి జ్ఞానేశ్వర్, కమిటీ సభ్యులు వై.వి.నాగేందర్, చంద్రకళ, శివ, సాయి కష్ణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: 'జగనన్న మీరే మా నమ్మకం-మీరే మా భవిష్యత్' కార్యక్రమం జయప్రదంగా జరుగుతున్న సందర్భంగా ఈ నెల 29వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు భవానీపురం ఆకుల రాజేశ్వరరావు వీధిలో ఉన్న తమ కార్యాలయం నుండి బెంజిసర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువత పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

బీసీల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?: శ్రీకాంత్

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో బీసీలను బలోపేతం చేసి వారి సంక్షేమానికి సిఎం జగన్ పెద్దపీట వేశారని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు లోకేష్ పాదయాత్రలో బీసీలపై కపటప్రేమ వలకబోస్తూ సిఎం జగన్‌పై అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో బీసీలకు ఎంత ఖర్చు చేశారో, ఇప్పటి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అభివృద్ధి, సంక్షేమంపై బీసీ భవన్ వేదికగా లోకేష్ చర్చకు సిద్ధమేనా అని సవాల్ చేశారు.

జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి, మత్తు పదార్థాల సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, యువతకి ఉద్యోగాలు లేక చెడు వ్యసనాల బారిన పడుతున్నారని, వైసిపి ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 35వ డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రాజ్ ఆధ్వర్యంలో పెజ్జోనిపేట ఆర్‌సిఎం చర్చ్ వద్ద నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ఉచిత పథకాలు వద్దని, ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సుమన్ నాయక్, నవీన్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, కొరగంజి వెంకటరమణ, మల్లెపు విజయలక్ష్మి, ఏలూరు సాయిశరత్, వెన్న శివశంకర్, బోట్ల సాయికుమార్, పిలిచేరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంపై సినిమా ప్రభావం అపారం

'విశ్వజనీన గీత' పుస్తకావిష్కరణలో తనికెళ్ల భరణి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తనికెళ్ల భరణి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సమాజంపై సినిమా ప్రభావం అపారమనిసినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి అన్నారు. విద్యార్థులు విద్యాబుద్ధులతో పాటుగా మానవీయ విలువలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో విద్యావేత్త ఎంఆర్‌కే మూర్తి రచించిన 'విశ్వజనీన గీత' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగింది. తనికెళ్ల భరణి పుస్తకాన్ని ఆవిష్కించి తొలిప్రతిని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు అందించారు. అనంతరం తనికెళ్ల భరణి మాట్లాడుతూ భగవద్గీతను నేటి తరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే దిశగా 'విశ్వజనీన గీత' పేరుతో ఎంఆర్‌కే మూర్తి తీసుకొచ్చారన్నారు. రామయణం, మహాభారత గ్రంథాలు సమాజాన్ని సంస్కరించే గొప్ప సాధనాలన్నారు. పిల్లల భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడి జీవితాలను త్యాగం చేసే తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ సినిమా ప్రభావం సమాజంపై అపారంగా ఉంటుందన్నారు. అయితే అందులో చెడును స్వీకరించినంతగా మంచిని ఈ సమాజం స్వీకరించదన్నారు. వెలంపల్లి మాట్లాడుతూ తనికెళ్ల భరణి కళారంగానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. రచయిత ఎంఆర్‌కే మూర్తి మాట్లాడుతూ విద్యార్థులను ప్రేరణనిచ్చేందుకు, వారిలో సజనకు పదును పెట్టేందుకు ఈ పుస్తకాన్ని తీసుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శుతు చలవాది మల్లికార్జునరావు, పి.లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాం రాధాకష్ణమూర్తి, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. సాహితీవేత్త డాక్టర్ జేవీ చలపతిరావు కార్యక్రమాన్ని నిర్వహించారు.